క్వాయర్ మిషన్ ఆపరేటింగ్ శిక్షణ పరిశీలన

ప్రజాశక్తి -మామిడికుదురు.

నాబార్డ్, ఎపిఎస్ఎస్‌డిసి సంయుక్త భాగస్వామితో పెదపట్నం లంకలో శ్రీ సాయి లక్ష్మి క్వాయర్ ఇండస్ట్రీస్‌లో నిర్వహిస్తున్న అగ్రికల్చర్ మిషన్ ఆపరేటర్ ట్రైనింగ్‌ను నాబార్డ్. ఎజిఎం(డిడి), జిల్లా మేనేజర్ సోమనాయుడు మంగళవారం పర్యవేక్షించారు. శిక్షణను పూర్తి చేసి సర్టిఫికెట్ తీసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఈ శిక్షణ ఉపాధికి ఉపయోగపడుతుందన్నారు. డిస్టిక్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ సందీప్ మాట్లాడుతూ శిక్షణ అనంతరం యూనిట్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొస్తే తమ శాఖ నుంచి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కటికిరెడ్డి గంగాధరం, ట్రైనర్ లక్ష్మీ, దివి మంగరాజు, తలుపుల రాజా, ఎస్.సూర్య పాల్గొన్నారు.

మైనింగ్ ప్రభావిత గ్రామాల్లో వసతుల కల్పన

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి - అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా, చిత్రంలో ఎంఎల్ఎ చిట్టిబాబు

జిల్లా మినరల్ ఫండ్ కేటాయింపులలో మైనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న పరిసర ప్రాంతాల్లో ప్రజల విద్య ఆరోగ్య, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా మినరల్ ఫౌండేషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గనులు, ఖనిజాల అభివృద్ధి నియంత్రణ చట్టం 1957లో చేసిన నిబంధనలను అనుసరించి, జిఒ 36 ప్రకారం పరిశ్రమలు వాణిజ్యం, మైనింగ్ కార్యకలాపాల వల్ల ప్రభావితమైన వ్యక్తులు, ప్రాంతాల ప్రయోజనాల కోసం పని చేయడానికి రాష్ట్రంలోని మినరల్ బేరింగ్ జిల్లాల్లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్‌లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా మినరల్ ఫౌండేషన్ల పని తీరు విరాళాల స్వీకరణ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2016 నుంచి సేకరించిన విరాళాలు ఖర్చు చేసిన వివరాలపై తొలుతగా సమీక్షించారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 9 మండలాల్లో మైనింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని మొత్తం 31 గ్రామాల పరిధిలో క్వారీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. ఖనిజ కార్యకలాపాలు ప్రధానంగా మండపేట, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మండలం, ఆలమూరు, ఐ.పోల వరం, పి.గన్నవరం, రాజోలు, కపిలేశ్వరపురం, రావులపాలెం, ఆత్రేయపురం, ముమ్మిడివరంలో ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు జిల్లా మినరల్ ఫండ్స్ మరియు పన్నుల రూల్స్ 9 కింద నిధుల వినియోగం కోసం గనులు, క్వారీలు, క్వారీల క్లస్టర్ నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాలు ప్రభావిత ప్రాంతాలుగా పరిగణిస్తారన్నారు. చబడ తాయని,10 నుండి 25 కి.మీ పరిధిలో ఉన్నవారు పరోక్షంగా ప్రభావిత ప్రాంతాలుగా పరిగణించబడతారన్నారు. రసీదులు ఖర్చుల ఆమోదం మంజూరైన పనుల పురోగతిపై కూడా సమీక్షించారు. గ్రావెల్ మెటల్‌పై 30శాతం, ఇసుకపై 10శాతం, గ్రానైట్‌పై 12.5శాతం వసూలు చేస్తారన్నారు. 2016 సంవత్సరం నుండి ఇప్పటివరకు సీనరీ వసూలు జిల్లా మినరల్ ఫండ్ రూ.3 కోట్ల మేర ఉన్నాయని తెలిపారు. వీటిని మూడు జిల్లాలకు కేటాయింపులు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కోనసీమ జిల్లా కేటాయించే నిధులలో రూ. 20 లక్షలు పి గన్నవరం నియోజక వర్గంలో సిసి డ్రెయిన్ నిర్మాణానికి కేటాయిస్తామన్నారు.. రాజోలు మండల పరిధిలో సోంపల్లి ఇసుక డిపో ఏర్పాటు చేస్తున్నామని, తాటిపాక లో కూడా ఇసుక డిపో ఏర్పాటుకు యోచన చేస్తున్నామన్నారు. జిల్లాలో ఏప్రిల్ 2022 నుండి ఇప్పటివరకు జిల్లా మినరల్ ఫౌండే షన్ ట్రస్టు ద్వారా రూ.12,22,698 ఫండ్ సేకరించామని తెలిపారు. ఏజెండాలో మండపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కంప్యూటర్లు కొరకు రూ.18.704 లక్షలు, పిచ్చుకలంక ఆర్ అండ్ బి రోడ్డు బ్రిడ్జ్ నిర్మాణం కొరకు రూ.29.50 లక్షలు, బండారు లంకలో బ్రిడ్జ్ రోడ్ నిర్మాణం కొరకు రూ. 17 లక్షలు, మండపేటలో చాణిక్య భవన్ చదును కోసం శాసన మండలి సభ్యులు తోట త్రిమూర్తులు రూ. ఐదు లక్షలు ప్రతిపాదించారు. ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ నిధులు వినియోగంలో మూడు జిల్లాలకు సమన్యాయం పాటించాలని కమిటీ సభ్యులను కోరారు. రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా మినరల్ పండ్ నిధులు మైనింగ్ కార్యక్రమాలను దష్టిలో ఉంచుకొని కేటాయింపులు జరపాలని కోరారు. గతంలో చేపట్టిన నిర్మాణ పనులకు నిధులు సరిపోక ఉన్న గ్యాపులను పూరించేందుకు ఈ నిధులు కేటాయించాలని కలెక్టర్ ని కోరారు. కోనసీమ జిల్లా ప్రజల సమస్యలను స్వయంగా చూసి అర్థం చేసుకొని కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తూ అటు రైతాంగానికి ఇటు ప్రజానీకానికి మేలు చేకూర్చడంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమంలో డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, ఖనిజాభివద్ధి శాఖ డిడి ఇ.నరసింహారెడ్డి, అసిస్టెంట్ జియాలజిస్ట్ జి.శ్రీనివాస్, పంచాయితీరాజ్ ఆర్‌డబ్ల్యూ ఎస్ఇలు చంటిబాబు, కృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ జెడి కాకి నాగేశ్వరరావు, ఎపిడి ఎంఎం.జిలాని, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దని, వర్షాలతో తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ధాన్యం స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించి అన్నదాతలలో ధైర్యాన్ని నింపుతామని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం అమలాపురం రూరల్ మండలం కామనగరువులో వెంకటసత్యనారాయణ ట్రేడర్స్ రైస్ మిల్లును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమ శాతం కొంచెం అటు ఇటుగా ఉన్న మిల్లర్లు రైతాంగాన్ని ఇబ్బంది పెట్టొద్దన్నారు. అన్నదాతల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో గిట్టుబాటు ధరలు కల్పించడంలో మిల్లర్లు తమ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ వసంతరాయుడు, తహశీల్దార్ పి.శ్రీపల్లవి, సర్పంచ్ నక్కా అరుణకుమారి, ఎఒ ధర్మప్రసాద్, విఆర్ఒ విఎఎ.సాయిశ్రీ, రమణి, నాయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న జెసి ధ్యానచంద్ర

ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జెసి ధ్యానచంద్ర అధికారులను హెచ్చరించారు. మంగళవారం వాడపల్లిలో ఆయన పర్యటించారు. ధాన్యం ఆరబోస్తున్న రైతులతో కళ్లాల వద్దకు వెళ్లి మాట్లాడారు. ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. సొమ్ములను నేరుగా బ్యాంకు ఖాతాలకు జమేస్తుందని తెలిపారు. మండలంలో 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా ఇప్పటికే 5,300 మెట్రిక్ టన్నులు సేకరించామని తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని వారం రోజుల్లో పూర్తి చేస్తామని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంవి.రామారావు తెలిపారు.. గోనె సంచుల లభ్యత, ట్రాన్స్‌పోర్ట్ తదితర అంశాలపై జెసి సమీక్షించారు. అనంతరం కొత్తపేట ఆర్‌డిఒ ఎం.ముక్కంటి లొల్ల గ్రామంలో రైసు మిల్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎఒ పట్టాభి రామారావు, ఇఒపిఆర్‌డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి విజయ్ , విఆర్ఒ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా లక్ష్య సాధన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి లక్ష్యాలను సాధించాలని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని డిగ్రీ కళాశాలల రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సి.కష్ణ అన్నారు. డాక్టర్ ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆర్‌జెడితో కూడిన బృందం మంగళశారం సందర్శించింది.కళాశాలకు అవసరమైన భవనాల నిర్మాణానికి, మౌలిక వసతులకు కషి చేస్తానని హామీనిచ్చారు. దాతల సహకారంతో బెంచీలు, ఫర్నిచర్ సమకూర్చిన ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌ను అభినందించారు..అకడమిక్ గైడెన్స్ అధికారి తులసి మస్తానమ్మ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కళాశాలకు అవసరమైన మౌలికసదుపాయాల కల్పనకు ప్రతిపాదనలను సిద్ధం చేసి కమిషనర్ దష్టికి తీసుకువెళ్లి బడ్జెట్ కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు.

సమస్యలకు పరిష్కారం ఏదీ?

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

గత సమావేశంలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలే మళ్లీ ప్రస్తావనకు వచ్చాయి. మండలంలో ప్రతి గ్రామంలో విద్యుత్, గృహ నిర్మాణ, విద్యాశాఖ, డ్రెయిన్లుకు సంబంధించిన సమస్యలే ప్రధానంగా లేవనెత్తారు. ప్రతి సమావేశంలో తమ సమస్యలను వింటున్నారే గాని పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రజా ప్రతినిధులు ఆవేదన చెందారు. మంగళవారం అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వెలుగు చూసిన ప్రజా ప్రతినిధుల ఆవేదన. గున్నేపల్లి అగ్రహారం లో చేపడుతున్న రోడ్డు విస్తరణ లో భాగంగా విద్యుత్ స్తంభాలను తొలగించారని మరలా వాటిని నిలబెట్టే పనిలో అలసత్వం చూపుతున్నారని సర్పంచ్ పెద్దిరెడ్డి రాము విద్యుత్ శాఖ అధికారులపై మండిపడ్డారు. ప్రక్క మండలమైన అంబాజీపేట విద్యుత్ శాఖ అధికారులు చూపుతున్న చొరవ మీరెందుకు చూపలేదని ప్రశ్నించారు. ఇలా రోడ్డు విస్తరణలో గ్రామంలో పలు సమస్యలు వెలుగు చూశాయని వాటిని పరిష్కరించమని ఎవరిని అడిగినా మా పరిధిలోకి రాదని ఎవరికి వారే తప్పించుకుంటున్నారని అన్నారు. లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు ఇచ్చారు కానీ స్థలం చూపించలేదన్నారు. అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడం బాధాకరమన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పూర్తిగా పాడైందని, కనీసం నాడు నేడు 2వ విడతలో కూడా ఈ పాఠశాల లేకపోవడం దారుణం అన్నారు. అందుకు విద్యాశాఖ అధికారులు నాడు నేడు 3వ విడతలో ఈ పాఠశాల ఉందని బదులిచ్చారు. కామనగరువు 2 ఎంపీటీసీ మాట్లాడుతూ పితానివారి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆనుకొని ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందన్నారు. రక్షణ గోడను నిర్మించాలని తెలియజేశారు. బండారులంక సర్పంచ్ పెనుమాల సునీత మాట్లాడుతూ పిహెచ్‌సి వద్ద విద్యుత్ స్తంభాలు వేయాలన్నారు. బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంను నియమించాలన్నారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ఉప్పలగుప్తం : వర్షాల కారణంగా నీట మునిగిన వరి పొలాలను డిఆర్‌సి వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. కూనవరం, కిత్తనచెరువు గ్రామాల్లో శాస్త్రవేత్తలు ఎఎస్ఆర్.శర్మ, ఎస్.బాలాజీ, ఆత్మ డిపిఒ వై.జ్యోతిర్మయి, వ్యవసాయ శాఖ ఎడిఎలు ఎంఎ,షంషీ, ఎవిఎస్.రాజశేఖర్, ఎఒ జి.కుమార్‌బాబు పర్యటించి వరి పొలాలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. పొలాల్లో కోత కోసిన వరి పనులు మొలకెత్తుండా ఒక లీటర్ నీటిలో 50 గ్రాముల ఉప్పును కలిపి ఆ ద్రావణాన్ని పనలపై పిచికారీ చేయాలన్నారు. అలాగే కళ్లాల్లో ఉన్న ధాన్యం మొలకెత్తకుండా వాటిపై కళ్ళ ఉప్పు చల్లాలని సూచించారు. డిసెంబర్ 31 నాటికి వరి నాట్లు పూర్తి చేస్తే అధిక దిగుబడులు సాధించొచ్చన్నారు. వర్షాలకు నీట మునిగిన నారుమడుల్లో వెంటనే నీటిని తోడేసి 5 సెంట్ల నారుమడిలో 2 కెజీల యూరియా చల్లాలని రైతులకు సూచించారు.

అయినవిల్లి మండలం విలసలో ప్రజలకు ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎంఎల్ఎ

విలసలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - అయినవిల్లి, రాజోలు

మండలంలోని విలస-2 సచివాలయం పరిధిలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వమించారు. పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పాల్గొన్నారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాల అమలతీరుపై అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వైసిపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ జగన్ అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగవిజయలక్ష్మి, సర్పంచ్‌లు కుసుమ లిల్లీ మంగేష్కర్, వారా జయసావిత్రి, కాశి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు వై.పండు, సొసైటీ ఛైర్మన్ ఎస్.కనకరాజు, నాయకులు వెంకటరమణ, సునీల్, లక్ష్మీనరసింహం, గుత్తుల నాగబాబు, కుడుపూడి విద్యాసాగర్, టి.జోషి, ఎం.సహదేవ్, డి.తులసి పాల్గొన్నారు.

రాజోలులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు పాల్గొని మాట్లాడారు. సంక్షేమ ఫలాలు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవు జ్యోతి, వైసిపి గ్రామ శాఖ అధ్యక్షుడు బోసు, నాయుకులు కంచర్ల శేఖర్, పెదబాబు, ఎన్.షణ్ముఖి, కె.చిన్నారి, జి.మనోహర్ పలువురు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యత తప్పనిసరి

మండపేట : సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూకదుర్గారాణి అన్నారు. మంగళవారం స్థానిక 26వ వార్డులో జరుగుతున్న సిసి రోడ్డు పనులను ఆమె వైసిపి పట్టణ కన్వీనర్ ఎం.బాపిరాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.7 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ నరేష్‌కు సూచించారు. వారి వెంట కౌన్సిల్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - యంత్రాంగం ఆలమూరు, ఆత్రేయపురం

జిల్లాలో వైజ్ఞానిక మంగళవారం ప్రదర్శనలు ఉత్సాహంగా జరిగాయి. **ఆలమూరు** మండలం చెముడులంకలో చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అధ్యక్షతన ఎస్‌టిఎస్ఎన్ఎం జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎంపిడిఒ కె.జాన్‌లింకన్, ఎంఇఒ డి.మురళీసత్యనారాయణ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. సుమారు 150 రకాల ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా వినూత్న ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ప్రధానంగా వాతావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వినియోగం వంటివి రోజు రోజుకూ పెరుగుతున్నాయన్నారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులు మరిన్న ప్రాజెక్టులను ఆవిష్కరించాలన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సిఎం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకుడు టి.వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సత్యనారాయణ, పిఎంసి చైర్మన్ సుంకర శ్రీనివాస్, వైసిపి నాయకులు డి.చంటి, ఎ.వీర్రాజు, బి.వీరవెంకట్రావు, ఇన్‌ఛార్జి హెచ్ఎం ఎస్.సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ఆత్రేయపురంలో** మహాత్మాగాంధీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను ఎంపిడిఒ నాతి బుజి ప్రారంభించారు. కరస్పాండెంట్ పిఎస్. రాజు పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ఆమె పరిశీలించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థులు 45 ప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఐదు ప్రాజెక్టులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశామని ఎంఇఒ పివి.ప్రసాదరావు తెలిపారు. లొల్ల, ర్యాలి, పేరవరం, వెలిచేరు, అంకంపాలెం ప్రాజెక్టులు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఆర్.మురళీకృష్ణ, బి.శ్రీనివాస్, ఎస్.జ్యోతిబసు, ప్రసాద్ పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** మండలం భీమనపల్లి శ్రీ శిరంగు రంగనాయకమ్మ జడ్‌పి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను డిఇఒ రవిసాగర్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు సైన్స్ పై అవగాహన పెంచుకుని తమ ప్రతిభను జాతీయస్థాయిలో కనబర్చాలన్నారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్ లో భీమనపల్లి, మునిపల్లి,గొల్లవిల్లి,చల్లపల్లి ఉన్నత పాఠశాలల ప్రదర్శన జిల్లా స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల హెచ్ఎం,ఎస్.సత్యకృష్ణ తెలిపారు. **కొత్తపేట** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను మార్గాల గంగాధర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల కో-ఆర్డినేటర్‌గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లకోటి వారి పాలెం హెచ్ఎం జి.రాజేశ్వరి వ్యవహరించగా కన్వీనర్గా మండల విద్యాశాఖ అధికారి ఎం.హరిప్రసాద్ వ్యవహరించారు. మండలంలోని 14 పాఠశాల విద్యార్థులు ప్రదర్శలిచ్చారు. కొత్తపేట బాలికోన్నత పాఠశాల, సాఫ్టవేర్ యాడ్స్ బాలుర ఉన్నత పాఠశాల, కొత్తపాలెం పాఠశాల ప్రాజెక్టుకు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు పి.ఇందిరాబాయ్, పిఎంసి చైర్మన్ మలవర్తి శ్రీనివాసరావు ఎంపిటిసి సభ్యులు ధూళి సూరిబాబు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** మండలం మురముళ్ల జడ్‌పి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఇన్ ఛార్జ్ ఎంఇఒ కె వెంకటేశ్వరరావు, హెచ్ఎం గోవిందు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాల్లో విద్యార్థులకు ఆలోచన శక్తి పెరిగిందంటే, ఉపాధ్యాయులు చేసిన కీషి అభినందనీయమన్నారు.ముందుగా సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ, వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణ రాజు (బాబ్జి రాజు) వైసిపి మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు ,దేవ స్థానం చైర్మన్ పెన్మత్స వాసురాజు, సొసైటీ అధ్యక్షులు సుంకర నాగబాబు, ఇందుకూరి రంగరాజు, కాటం సత్తిరాజు, సర్పంచ్ కాళే రాజబాబు, ఎంపిటిసి సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలమూరులో....

మురముళ్లలో బహుమతులు అందిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్

కార్టూ'నిజం'

గడపగడపకూ వైసిపి.. కార్యా.. ఇంటింటికీ మంచినీళ్లు.. సంగతి చూడండి ముందు..!!

సమస్యలు పరిష్కరించాలని విఆర్‌ఒల నిరసన

మండపేట : సమస్యలు పరిష్కరించాలంటూ తహశీల్దార్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో విఆర్‌ఒలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షులు దుర్గారావు మాట్లాడుతూ పని ఒత్తిడి కారణంగా చనిపోయిన విఆర్‌ఒల కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలన్నారు. విఆర్‌ఒలకు పని ఒత్తిడి తగ్గించాలని, భూ రీసర్వే పేరుతో విఆర్‌ఓలు ఖర్చు చేసిన డబ్బులను వెంటనే చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ నిర్దేశించిన సమయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో కార్యదర్శి కట్టా రాజేష్, మండలంలో విఆర్‌ఒలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కపిలేశ్వరపురం : పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. అంగరలో గడపగడపూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో అంగర, పడమర ఖండ్రిక గ్రామాల సర్పంచులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి పుట్టపూడి వీరవెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనుగోలుదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

మండపేట : స్థానిక గాంధీనగర్ లోని రైతు బజార్‌లో కొనుగోలుదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన రైతు బజార్‌ను సందర్శించారు. రైతు బజారులో ఉన్న కూరగాయలు, కిరాణా షాపుల నిర్వాహకులు గంపలు, బుట్టలు, ఇతర సామగ్రి దారిలో అడ్డుగా పెడుతుండటంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని రైతు బజార్ ఎస్టేట్ అధికారి సతీష్‌ని ఆదేశించారు.

గృహ నిర్మాణాల వేగవంతానికి ఆదేశం

ఆలమూరు : ప్రభుత్వం ద్వారా మంజూరైన గహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆ శాఖ ఎఇ డి.శ్రీనివాస్, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చెముడులంక శ్రీ కష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపంలో సర్పంచ్ అధ్యక్షతన లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

అసమర్థ ప్రభుత్వంతో రైతులకు ఇబ్బందులు

టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల

ప్రజాశక్తి-రాజోలు

అసమర్థ వైసిపి ప్రభుత్వంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుందని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలు రైతులను నిండా ముంచాయన్నారు. రైతులకు ఓ వైపు పెట్టుబడి గుదిబండగా మారితే.. మరో వైపు ప్రభుత్వం నుంచి కనీస సాయం అందకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నాయి గాని చేతలు మాత్రం గడప దాటడం లేదని విమర్శించారు. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేల కోట్లతో ప్రకతి విపత్తు నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన సంగతి ముఖ్యమంత్రికి గుర్తు లేదా? అని ప్రశ్నించారు. పంటలు వేసే ముందే ధరలు ప్రకటిస్తామని చెప్పి నేటికీ ఆచరించలేదన్నారు. రైతులు వర్షాలు, వరదలతో పంట నష్టపోయి బాధల్లో ఉంటే జగన్ రెడ్డి మాత్రం తాడేపల్లి ప్యాలెస్‌ను వదలి బయటకు రావట్లేదన్నారు. మరో వైపు వ్యవసాయ శాఖా మంత్రి పేకాట క్లబ్‌లు, కల్తీ మద్యం వ్యాపారంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోలు చేయలేక వరిసాగు చేయొద్దని మంత్రి వ్యాఖ్యానించడం చేతకానితనానికి నిదర్శనమన్నారు. వరి, మిరప, మెక్కజొన్న, వేరుశనగ రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టాలపై ముఖ్యమంత్రి చెప్పే గణాంకాలకు, వాస్తవాలకు పరస్పర విరుద్ధంగా ఉందన్నారు. 175కు 175 సీట్లని అరవడం కాదు.. కనీసం 175 మంది రైతుల్నైనా ఆదుకోండని ఆయన సలహా ఇచ్చారు. పంట కొనుగోళ్లలో టిడిపి హయాంలో 3 దశలుంటే నేడు 18 దశలు విధించారని తెలిపారు. తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న బండారు

ధాన్యం కొనలేని దుస్థితిలో ప్రభుత్వం

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు

ప్రజాశక్తి -రావులపాలెం

రాష్ట్రానికి రూపాయి ఆదాయం కూడబెట్టలేని ఈ ప్రభుత్వం, అధిక వడ్డీతో కూడిన బాండ్స్‌ని అమ్మడం తప్ప, రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. ఈతకోటలో మంగళవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఇంఛార్జ్ గంటి హరీష్‌మాథూర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. బండారు మాట్లాడుతూ నిబంధనల పేరుతో ధాన్యం కొనుగోలుకు రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సకాలంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక, ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లించడంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు మిల్లర్లలను ఆశ్రయించుకోవచ్చని అధికారులు చెప్పడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభిరామారావు, మిరియాల రాము, ఎర్రంశెట్టి నాగేశ్వరరావు, కేత శ్రీను, చిలువూరి సతీష్ రాజు, మాసాబత్తుల ఆనందరావు, జక్కంపూడి వెంకటస్వామి, సయ్యపురాజు రామకష్ణరాజు, సాధనాల సాధనాల శ్రీనివాస్, జనిపిరెడ్డి గణపతి, గంద్రుతు సత్తిబాబు, కముజు గణపతి, బోడపాటి రాంబాబు, మానే గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి సిఇఒ సత్యనారాయణ

జడ్‌పిటిసి సభ్యులకు ఒక రోజు శిక్షణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ విజయవాడ ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జడ్‌పిటిసిలకు, ఎలక్టెడ్ రిప్రజెం టేటివ్‌లకు (ఈఆర్), ఎంపిపిలకు సంబంధిత అభివద్ధి శాఖల అధికారులతో ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ సిఇఒ ఎన్‌వి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్‌పి చైర్మన్ వేణు గోపాలరావు మాట్లాడుతూ పంచాయితీరాజ్ సంస్థలు స్థానిక ప్రభుత్వాలుగా సమర్థవంతంగా పనిచేయుటకు గ్రామస్థాయిలో బలమైన వ్యవస్థగా ప్రతీ 2000 మంది జనాభాకు ఒక గ్రామ సచివాలయ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏర్పాటు చేసిందన్నారు. సిఇఒ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు అందించేందుకు వివిధ శాఖల ఏకీకరణ ద్వారా సమగ్ర గ్రామ, మండల, జిల్లా పంచాయతీ అభివద్ధి ప్రణాళికలను ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో నాణ్యమైన అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలనారు. కార్యక్రమంలో డిపిఒ ఆర్.విక్టర్, డిప్యూటీ సిఇఒ, అధికారులు పాల్గొన్నారు.

ఈత పోటీల్లో సునయనకు కాంస్యం

ప్రజాశక్తి - కాకినాడ

కాంస్య పతకం అందుకుంటున్న దీప్తి సునయన

రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో కాకినాడ విద్యార్థిని సునయన సత్తా చాటింది. ఏపీ సబ్ జూనియర్, జూనియర్ వింటర్ ఆక్వాటిక్ ఇంటర్ జిల్లాల ఛాంపియన్ షిప్పులో పీఎస్ ఆర్ఎస్ దీప్తి సునయనకు కాంశ్య పతకం దక్కింది. ఈనెల 10,11 తేదీల్లో ఏలూరులో జరిగిన పోటీలలో 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలో సునయన ప్రతిభ చూపింది. జిల్లా స్థాయిలో విశేషంగా రాణించిన ఆమెకు రాష్ట్ర స్థాయి పోటీల్లో కాకినాడ జిల్లా జట్టు తరుపున పాల్గొనే అవకాశం వచ్చింది. తతీయ స్థానంతో జిల్లాకు గుర్తింపు తెచ్చిన దీప్తి తల్లిదండ్రులు పసుపులేటి శివ ప్రసాద్, అర్చన, కోచ్‌లు రాజషేక్, అజయ్‌లు సునయనను అభినందించారు.

క్రీక్ పనులపై ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ రమేష్

క్రీక్ పునరుద్ధరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి -కాకినాడ కార్పొరేషన్

ఆటుపోట్ల సమయంలో సముద్రం నుంచి వచ్చే నీరు కాకినాడ దుమ్ములపేట వద్దనున్న క్రీక్ ద్వారా ప్రవహించేది. క్రీక్ వద్ద నీటి ప్రవాహం తగ్గిన నేపథ్యంలో ఆ క్రీక్‌ను విస్తరించాల్సిందిగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సూచించిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు అక్కడ జరుగుతున్న పునరుద్ధరణ, విస్తరణ పనులను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఎస్ఇ పి.సత్యకుమారి, డిఇ మాధవి, ఏఈ వై నాగేశ్వరరావు, పలువురు అధికారులు సిబ్బంది ఉన్నారు.

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ పాఠశాలలోని భవిత కేంద్రంలో ఉన్న వికలాంగ బాలల తల్లిదండ్రులందరూ తమ పిల్లల కోసం ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఫిజియో థెరపిస్టు డాక్టర్ బి.అపర్ణ సూచించారు. మంగళవారం భవిత కేంద్రంలో ఉన్న బాలలకు ఆమె ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బాలల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఫిజియోథెరపీ వల్ల బాలలకు ఎన్నో సత్ఫలితాలు వస్తున్నందున మండల పరిధిలో, పట్టణ పరిధిలో ఉన్న వివిధ రకాల వికలాంగ బాలల తల్లిదండ్రులు తమ పిల్లల కోసం క్రమం తప్పకుండా ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భవిత సిబ్బంది బి దుర్గా ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో వికలాంగ బాలలందరికీ మంగళవారం 5 వ సచివాలయం వాలంటీర్లు నాని, నవీన్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిరియానీ భోజనాలను అందజేశారు.

బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ పదవికి రాజీనామా

ప్రజాశక్తి- రౌతులపూడి

రాజీనామా పత్రం చూపుతున్న గాడి నూకరాజేశ్వరరావు

ప్రతిపాడు నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్ పదవికి గాడి నూక రాజేశ్వరరావు రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం తెలిపారు. ప్రతిపాడు నియోజ క వర్గంలో 65 శాతం మంది బీసీ ఓటర్లు ఉండగా బీసీలను ప్రధాన రాజకీయ పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాజీనామా లేఖను కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు చిలకూరి రామ్‌కుమార్‌కు పంపినట్లు తెలిపారు. కార్యకర్తలు అభిమానులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ తెలియజేస్తానని ఆయన పేర్కొన్నారు.

రగ్బీ క్రీడాకారిణి యర్రా జ్యోతితో ఉపాధ్యాయులు

అఖిల భారత రగ్బీ పోటీలకు జ్యోతి ఎంపిక

ప్రజాశక్తి-కరప

అఖిలభారత రగ్బీ పోటీలకు గురజనాపల్లి హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎంపికైనట్లు హెచ్ఎం బిఆర్‌వి ప్రసాద్‌రావు మంగళవారం తెలిపారు. ఈనెల 21, 22 తేదీల్లో గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరగనున్న అఖిల భారత రగ్బీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడటానికి యర్రా జ్యోతిచంద్రిక ఎంపికయిందని తెలిపారు. ఈసందర్భంగా హెచ్ఎం బి.ఆర్.వి ప్రసాదరావు, పాఠశాల కమిటీ చైర్మన్ పి.వీరబాబు, గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని జ్యోతి గుజరాత్ వెళ్లడానికి ఉపాధ్యాయ బృందం రూ.5000 సహాయం అందజేశారు. ఉపాధ్యాయులు వి.వి. రమణమూర్తి, బి.శ్రీనివాస్, అర్జున్ రావు, పి.హెూమపతి రావు, సి.హెచ్. రమేష్, మహిళలు ఉపాధ్యాయినులు పి.భవానీ, కె.సరస్వతి, ఎం. మాణిక్యాంబ విద్యార్థినిని అభినందించారు.

ముగిసిన టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

- పలు విభాగాల్లో కొనసాగుతున్న సెమీ ఫైనల్స్ పోటీలు - నేడు ఫైనల్స్

ప్రజాశక్తి- పెద్దాపురం

70 ప్లస్ డబుల్స్ విజేతలు రాజా సూరిబాబు రాజు, తహిరాలీలకు బహుమతి అందజేస్తున్న టెన్నిస్ క్లబ్ అధ్యక్షులు పద్మరాఘవరావు

స్థానిక లిటరరీ అసోసియేషన్ గ్రౌండ్‌లో గిష్టా, లిటరరీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10న ప్రారంభమైన ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలు మంగళవారం సెమీ ఫైనల్స్ హెూరా హెూరీగా జరిగాయని టెన్నిస్ క్లబ్ అధ్యక్షులు పసల పద్మ రాఘవరావు తెలిపారు. 35 ప్లస్, 45 ప్లస్, 55 ప్లస్,65 ప్లస్, 70 ప్లస్ విభాగాల్లో సింగిల్స్, డబుల్స్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయన్నారు. మంగళవారం సాయంత్రం 70 ప్లస్ విభాగంలో సింగిల్సు , డబుల్సు పోటీలు ముగిసాయన్నారు. ఈ పోటీల్లో సింగిల్స్‌లో మహారాష్ట్రకు చెందిన తహిరాలీ విన్నర్‌గా విజయం సాధించగా, ఆంధ్రప్రదేశ్ కి చెందిన టి.పద్మాలు రన్నర్స్‌గా విజయం సాధించారన్నారు. 70 ప్లస్ డబుల్సు విభాగంలో పెద్దాపురానికి చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజు, మహారాష్ట్రకు చెందిన తహిరాలీలు విన్నర్స్‌గా విజయం సాధించారన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టి.పద్మాలు, మహారాష్ట్రకు చెందిన ఎస్.పారేక్‌లు రన్నర్స్ గా విజయం సాధించారన్నారు. ఈ నెల 14న 35 ప్లస్,45 ప్లస్, 55 ప్లస్,65 ప్లస్ విభాగాల్లో సింగిల్సు, డబుల్సు ఫైనల్స్ జరుగుతాయన్నారు.

70 ప్లస్ విజేతలకు బహుమతులు అందజేత

మంగళవారం సాయంత్రం టెన్నిస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో పసల పద్మ రాఘవరావు, సిహెచ్ విజయ ప్రకాష్,రావు ప్రభాకర్‌రావు, డాక్టర్ సురేష్‌లు 70 ప్లస్ సింగిల్సు, డబుల్సు విజేతలకు బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఇఒ, ఉపాధ్యాయులు

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - సామర్లకోట

మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఇఒ వైవి శివ రామకష్ణయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్ చందలాడ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఐదు టీమ్ లకు సంబంధించి 19 ఉన్నత పాఠశాలల నుండి 75 ప్రాజెక్ట్ లతో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఒక్కో థీమ్ నుండి మూడు ఉత్తమ ఎగ్జిబిట్స్‌ను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఐదు ప్రాజెక్ట్‌లను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఎంఇఒ తెలిపారు. నోడల్ అధికారిగా హెచ్ఎం తోటకూర సాయి రామకష్ణ వ్యవహరించారు. ఉపాధ్యాయులు, సీఆర్‌పిలు శ్రీనివాస్, ఉమామహేశ్వర రావు, వీర్రాజు, మణికంఠ, టి వైకుంఠం, సేవలందించారు.

కమిషనర్ శ్రీనివాస్‌ను అభినందిస్తున్న సచివాలయ ఉద్యోగులు

నూతన కమిషనర్‌కు అభినందన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర్ పంచాయతీ నూతన కమిషనర్‌గా మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు. అభినందించిన వారిలో పలువురు ప్రజా ప్రతినిధులు, నగర పంచాయతీ ఉద్యోగులు కె.రవికుమార్, బి.వెంకటేశ్వర్లు, జి.అరుణాచలం, పప్పు నాగేశ్వర రావు, కరోతు రమేష్, కె.మహేష్, డి.రమణ, సచివాలయ మహిళా పోలీసులు, స్వర్ణపూడి ప్రవల్లిక, నూక రత్నం, జగదీశ్వరి, రమ్య, స్వాతి, మెప్మా సిబ్బంది, ఆర్‌పిలు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

గల్ఫ్ ఏజెంట్ మోసంపై కేసు

మామిడికుదురు : మస్కట్‌లో పని ఇప్పిస్తానని చెప్పి విజిటింగ్ వీసా తీసి విదేశాలకు పంపి మోసగించిన ఏజెంట్ దేవరకొండ నరేంద్ర కుమార్‌పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు తల్లి సురవరపు సరస్వతి మంగళవారం నగరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొగలికుదురుకు చెందిన సురవరపు దుర్గభవానిని తణుకుకు చెందిన గల్ఫ్ ఏజెంట్ నరేంద్ర కుమార్ ఉపాధి నిమిత్తం మస్కట్‌లో పని ఇప్పిస్తానని సెప్టెంబర్ 13న మస్కట్ దేశానికి పంపించాడు. అక్కడి వెళ్లిన భవానికి అది విజిటింగ్ వీసా అని తెలిసింది. మోసపోయానని తెలియడంతో కుటుంబ సభ్యులకు విషయం తెలిపింది. భవాని కుటుంబ సభ్యులు ఏజెంట్‌ను సంప్రదించగా స్పందించట్లేదు. దీంతో బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ షేక్ జానీబాషా తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

పిఠాపురం మండలం, విరవాడకు చెందిన కందా వీర గణేష్ తండ్రి: వెంకటరమణ గారికి చెందిన పాస్‌పోర్టు నెం.N9111801 విశాఖపట్టణం పాస్‌పోర్టు అధికారులచే 2016వ సంవత్సరంలో పాస్‌పోర్టు మంజూరు చేయబడినది. సదరు పాస్‌పోర్టును జిరాక్స్ నిమిత్తం విరవాడలో మా ఇంటి నుండి పిఠాపురం పోలీస్ స్టేషన్ ఏరియాలో జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

కందా వీరగణేష్
తండ్రి: వెంకటరమణ, డో.నెం.6-7, విరవాడ
పిఠాపురం మండలం, సెల్:8688695937

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి పిఠాపురం వారి కోర్టులో

H.M.O.P.No. 24/2022

బిట్వీన్:
కోడూరి సూర్యనారాయణ అనే నాని ...పిటీషనరు

మరియు

కోడూరి రాజేశ్వరి, భర్త:, సూర్యనారాయణ, తండ్రి: బండార్లంక లేటు రామారావు, వయస్సు 28 సంవత్సరములు, డోకిపర్తి నాగేశ్వరరావు, డో.నెం. 7-126, విరవాడ గ్రామము, పిఠాపురం మండలం, ప్రస్తుతం పసలపూడి గ్రామం, రాయవరం మండలం. ...రెస్పాండెంటు

పై నెంబరు పిటీషనును, పిటీషనరు మీ నుండి విడాకులు కోరుచూ పిటీషనరు దాఖలు చేసుకొనగా శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారంగా పై నెంబరు పీటీషనులో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది.20-12-2022వ తేదీకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియజేయవలెను.** లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 20-12-2022

కందా వెంకట రమణ
అడ్వకేట్, పిఠాపురం.
సెల్:93463 30567

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 539/2021

వాది: గూడూరి వెంకట సూర్య రామకృష్ణ

మరియు

ప్రతివాది: పెద్దిరెడ్డి నాగరాజు, తండ్రి: దేవేంద్ర రావు, సా॥ డో.నెం. 3-219/4, కె.బి.సావరం, ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా.

వాది చేయించిన ప్రకటన

పై నెంబరు దావాను వాది ప్రామిశరీ బాకీ గురించి ప్రతివాది అయిన పెద్దిరెడ్డి నాగరాజు మీ పైన పై నంబరు దావాను దాఖలు చేయగా, ప్రతివాది అయిన మీరు శ్రీ కోర్టు వారి దావా సమనులను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచూ ఆలస్యం చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు అమలు జరుగు నిమిత్తం **ది. 28-12-2022వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు గాని, మీ తరుపు అడ్వకేట్ వారు గాని స్వయంగా హాజరయ్యి ఆక్షేపణలను తెలియపరుచుకోవలెను.** లేనిచో మీపైన పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేదీ: 28-12-2022

జి.ఎన్.వి.ఎస్.సిహెచ్.వై.ప్రసాద్
వాది తరుపు అడ్వకేట్,
తణుకు, తణుకు. ప॥గో॥జిల్లా.
08-12-22. సెల్: 77992 359999

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S.No. 26/2016

బిట్వీన్:
నంబూరి రాజ గోపాల్ ...వాది

అండ్

గుత్తుల వెంకట రమణమూర్తి వగైరా ...ప్రతివాదులు

TO:
D-7: Guttula Dharmaraju, S/o. Satya narayana, Hindu, Inam, age 46 Years, Flat No.A.1, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-8: Peyyala Ratnakumari, W/o. Yalla Timothi Samuel Raju, Hindu, House Wife, age 52 Years, Flat No.A.2, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-9: Nakka Chittibabu, S/o. Hanumantha rao, Hindu, Employee, age 59 Years, Flat No.A.3, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-10: Sayyed Baji, S/o. Sayyed Patcha, Muslim, Inam, age 56 Years, Flat No.A.4, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-11: A.V.V.S. Ravi Kumar, Hindu, Inam, age 50 Years, Flat No.A.5, Saptagiri Apartments, AY Road, Near Red ridge, Amalapuram.
D-16: Paramata Chittitalli, W/o. Ganga Bujjibabu, Hindu, House Wife, age 44 Years, Flat No.B.4, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-20: Manchem Sai Kumari, W/o. Srinivasarao, Hindu, House Wife, age 34 Years, Flat No.C.2, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-22: Sheik Mohammed Alish, S/o. Sheik Sayyed Ahmed, Muslim, Inam, age 48 Years, Flat No.C.5, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-23: Ch.Lakshmi Krishna, S/o. Veeraswamy, Hindu, Inam, age 34 Years, Flat No.C.6, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-24: Zarina Begum, W/o. Dr. Sheik Suleman, Muslim, House Wife, age 46 Years, Flat No.D.1, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-29: Sk. Fathimunnisa Begum, W/o. Sk. Ahemd Alish, Muslim, House Wife, age 46 Years, Flat No.D.6, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-30: Buka Ravi Kishore, S/o. Rama Krishnarao, Hindu, Inam, Wife, age 40 Years, Flat No.E.1, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-31: S.Poonamnadham, S/o. Viswa nadham, Hindu, Inam, age 40 Years, Flat No.E.4, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-32: Rankireddi Sri Ganapathirao, S/o. Venkata Subbarao, Hindu, Inam, age 42 Years, Flat No.E.5, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.
D-33: G.Nagalakshmi Narasayamma, W/o. Venkata Ramanalal, Hindu, Inam, age 40 Years, Flat No.E.6, Saptagiri Apartments, AY Road, Near Red Bridge, Amalapuram.

ఈ పై నెంబరు దావాలో వాది, ప్రతివాద్లు పై ఈ దావా దాఖలు చేసినాడు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను తీసుకొనచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా **ది.15-12-2022 సం॥రం తేదీన వాయిదా అని తెలియ జేయడమైనది. కాబట్టి మీరందరూ వాయిదా తేదీన స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను.** లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఈ పేపరు ప్రకటక ద్వారా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేదీ: 15-12-2022

చింతపల్లి అజయ్ కుమార్
అమలాపురం, అడ్వకేట్, అమలాపురం.
13-12-22. సెల్: 98498 64699

స్వాధీనం చేసుకున్న బైకులతో పోలీసు అధికారులు

రెండు ద్విచక్ర వాహనాల స్వాధీనం

ప్రజాశక్తి - మండపేట

స్థానిక బైపాస్ రోడ్డులోని జంక్షన్ వద్ద పట్టణ ఎస్ఐ ఎం.అశోక్, ఎఎస్ఐ చెన్నారావు తమ సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నెంబర్లు లేని రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సరైన పత్రాలు లేని 17 మంది వాహనదారులకు రూ.4095 జరిమానా విధించారు.

శిబిరంలో మాట్లాడుతున్న డైరెక్టర్ త్రినాథ స్వామి

నిరుద్యోగుల శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఉద్యోగ సాధనలో అత్యుత్తమ ఉత్తీర్ణత మార్కులు సాధించేందుకు మానవత సేవా సంస్థ అందిస్తున్న శిక్షణా తరగతులను నిరుద్యోగులంతా ఉపయోగించుకోవాలని మానవత శాఖ గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్ధనరావు అన్నారు. పోలీసు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు నెల రోజుల పాటు తాళ్లపూడిలోని కరిబండి డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న ఉచిత శిక్షణ శిబిరాన్ని జనార్ధనరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మానవత శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజ సేవతోపాటు విద్యాపరంగా నిరుద్యోగులకు విద్యార్థులకు అందిస్తున్న సేవలను వివరించారు. కళాశాల డైరెక్టర్ స్వామి మాట్లాడుతూ తమ కళాశాలలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రసాద్, మురళి, మాధవరావు పాల్గొన్నారు.

అక్రమ మద్యం, సారా ధ్వంసం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన పోలీస్‌స్టేషన్లో వివిధ దాడుల్లో దొరికిన అక్రమ మద్యాన్ని పోలీసులు మంగళవార ధ్వంసం చేశారు. ఇఎసి శివరామరాజు తెలిపిన వివరాల మేరకు బైపాస్ రోడ్డు 216 విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన ఉన్న లేఅవుట్‌లో రూ.6.15 లక్షల విలువ చేసే మద్యాన్ని ధ్వంసం చేశామన్నారు. 180 ఎంఎల్ బాటిళ్లు 6,679, 55 బీర్లు, ఆరు ఫుల్ బాటిళ్లు, ఐదు హాఫ్ మద్యం బాటిళ్లు, 10 లీటర్ల సారాను ధ్వంసం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థినులు

ప్రజాశక్తి - ధవళేశ్వరం

కస్తూర్బా గాంధీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మహీంద్రా ఫైనాన్స్ సహకారంతో 'నేస్తం' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 100 మొక్కలను నాటారు. మహేంద్ర ఫైనాన్స్ ప్రాజెక్ట్ (హరియాలి 2022) కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం ఆర్.విజయ దుర్గ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, విద్యార్థులు నాటిన ప్రతి మొక్కనూ ఒక్కొక్కరు దత్తత తీసుకుని వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకోవాలని తెలిపారు. ఎ.ఎ.విక్రమ్, ఆర్.రవికుమార్, డి.శివశంకర్, జి.మనోజ్, కె.దిలీప్, జి.ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని విద్యాశాఖ

కొవ్వూరు రూరల్ : పట్టణంలో విద్యా శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలకు సంభంధించిన సమాచారం తనకు స్థానిక ఎంఇఒ నుంచి రావడం లేదని మున్సిపల్ ఛైర్మెన్ బావన రత్నకుమారి తెలిపారు. మంగళారం ఆమె మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విలేకరుల ద్వారా తెలిసిందన్నారు. ఈ విషయమై డిఇఒతో ఫోన్‌లో ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానం లేదన్నారు.

పేద విద్యార్థికి ఎన్ఆర్ఐ సాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఆర్థిక సమస్యలతో పేద విద్యార్థి ఉన్నత చదువుకు ఆటంకం కలగరాదనే ఉద్దేశంతో ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు వేలివెన్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గన్నమని పుల్లయ్య చెప్పారు. తణుకు పట్టణానికి చెందిన కాటా లోకేష్ చదువులో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ, గుజరాత్‌లోని గాంధీనగర్ ఐఐటిలో సీటు సాధించాడు. న్యూజిలాండ్‌లో ఉంటున్న మండలంలోని చివటం గ్రామస్తులు గుంటుపల్లి సాంబశివరావు, స్నేహలత దంపతులు లోకేష్‌కు ఐఐటి మొదటి సంవత్సరం ఫీజును చెల్లించారు. రెండో సంవత్సరం ఫీజు రూ.50 వేలు కూడా అందించారు. ఇటీవల గ్రామానికి వచ్చిన ఆ దంపతులు లోకేష్‌కు స్వయంగా నగదు అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్, తల్లిదండ్రులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. 2021 డిసెంబర్ నెలలో పేద విద్యార్థికి ఎన్నారై అండ అంటూ ప్రజాశక్తి దినపత్రికలో వార్త ప్రచురితమైంది.

పొలంబడి ద్వారా వ్యవసాయ విస్తరణ

ప్రజాశక్తి-కడియం

మురమండ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పొలంబడి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అదనపు ప్రాజెక్ట్ మేనేజర్ మహమ్మద్ వలీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పండించే పంటలకు మార్కెటింగ్‌లో అధిక ధర ఇస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండించే ప్రతి పంటతో ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి చేస్తూ నేల సంరక్షణ, వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ, పెట్టుబడి తగ్గిస్తూ అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, వరలక్ష్మి, గౌతమ్ పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇద్దరికి జైలు

ప్రజాశక్తి - మండపేట

చోరీ కేసులో ఇద్దరికి జైలు, జరిమానా విధిస్తూ ఆలమూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు నిచ్చారని రూరల్ ఎస్ఐ శివకృష్ణ తెలిపారు. 2019లో ద్వారపూడి గ్రామానికి చెందిన కనకరాజు ఇంట్లో జరిగిన చోరీపై అప్పటి ఎస్ఐ దొరరాజు కేసు నమోదు చేశారు. నిందితులుపన్నీరు రాంబాబు, కేతినీడి వీరబాబుపై నేరం రుజువు కావడంతో వారికి జడ్జి దీపా దైవకప ఏడాది జైలు, రూ.వేయి జరిమానా విధించారిన ఎస్ఐ తెలిపారు.

పోటీల్లో విజేతలకు బహుమతుల అందజేత

ప్రజాశక్తి-పెరవలి

మండలం కాకరపర్రులో ఎస్వీఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాన్యువల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సిఎస్ఎన్.రెడ్డి, పీడీ జేమ్స్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 574/2019

Between:
M.Rama Rao ...*Plaintiff*

AND

1. Sambathula Venkateswara Rao, R/o. Prakasa Rao, D.No. 3-44, Rajanagaram, E.G.Dist.,
2. Sambathula Sridevi, W/o. Venkateswara Rao, D.No. 3-44, Rajanagaram, E.G.Dist.,
3. Sambathula Srinivasa Rao, S/o. Prakasa Rao, D.No. 3-44, Rajanagaram, E.G.Dist.,
4. Sambathula Subba Lakshmi, W/o. Prakasa Rao, D.No. 3-44, R/o. Rajanagaram, E.G.Dist., ...*Defendants*

నోటీసు

పై నెంబరు తాలూకు 1 నుండి 4 ప్రతివాదులు అయిన మీకు పై నెంబరు కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై నెంబరు దావా **ది. 26-12-2022వ తేదీకి** వాయిదా అయి వున్నది. కావున మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి ఆక్షేపణలు తెలియపర్చుకోని ఎడల పరోక్షమునందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
08-12-22 అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పెద్దాపురం

I.P. No. 16/2022

Between:
Lakkoju Narayanamurthy, S/o. late Kameswara Rao, Hindu, age 57 years, Real Estate Business, Door No. 3-255, Manchineellu Cheruvu Veedhi, Lingamparthy Village, Yeleswaram Mandal. ...*Petitioner*

AND

1. Vaagu narasimha Prasad, S/o. Visweswara Rao, Hindu, aged 50 years, Annapoorna Book Stall, Opp. Vinayaka Temple, Main Road, Old Bus Stand, Yeleswaram.
2. Aasapu Bhimaraju, S/o. Chinnabbai, Hindu, aged 40 years, Teacher, Baavi Veedhi, Near Ramcolu, Lingamparthi, Yeleswaram Mandal.
3. Juvvena Gavarraju, S/o. Veerabhadra Rao, Hindu, aged 50 years, H.No.6-411, Lingavaram Colony, Yeleswaram.
4. Ketineni Krishna Veni, W/o. Undavilli Satyanarayana, Hindu, aged 54 years, C/o. Chikkala Venkateswarlu, Teacher, K.Kotapadu, Rangampeta Mandal.
5. Karri Buji, S/o. Apparao, Hindu, aged 55 years, (ASI), near Sattemma Talli Temple Road (Punta), Yeleswaram - 533 429.
6. Saripelli Ramachandra Raju, S/o. Akula Raju, Hindu, aged 50 years, Vilasa Gramam, Ayinavilli Mandal.
7. Maddeti Manikanta Reddy, S/o. Narasa Reddy, Hindu, aged 28 years, M/o. Leelavathi, Mohanapuram, H.No. 1-99, Near Ramalayam, Gangavaram Mandal.
8. Pudigi Satyanarayana, S/o. Suryanarayana, Hindu, aged 58 years, (Teacher), Ramalayam Street, D.No. 1-253, Ramavaram Mandal.
9. Adaureddy Appala Naidu, S/o. Veeri Naidu, Hindu, aged 60 years, D.No. 2-200/5, Sarada Nagar @ ND Line, Narsipatnam 531116, Anakapalli Dist.,
10. Chikkala Ramakrishna, S/o. venkatesh, Hindu, aged 30 years, H.No. 3-88/1, Lingamparthi Village, Yeleswaram Mandal 533 429.
11. Ananta Srinivas, S/o. Adinarayana, Hindu, aged 30 years, H.No. 4-580, Road No.5, Sarada Nagar, Near Kamala Nagar Bus Stop, Hyatnagar 500070, K.V.Rangareddy Dist., TN.
12. Daatla Rama Rau, S/o. Butci Raju, Hindu, aged 53 years, Rajavommangi Village 533436.
13. Pothula N.V.V.R.Subba Rao, S/o. Babu Rao, Hindu, aged 50 years, (Teacher), Drivers Colony, Gokavaram.
14. Maddeti Leelavathi, W/o. Narasa Reddy, Hindu, aged 50 years, H.No. 1-99, Near Ramalayam, Gangavaram, Gangavaram Mandal.
15. Saripalli Ramachandra Raju, S/o. Suryanarayana, Hindu, aged 50 years, Vilasa Village, Ayinavilli Mandal.
16. Chikkala Venkateswarulu, S/o. Kama Raju, Hindu, aged 55 years, K.Kotapadu, Rangampeta Mandal.
17. Sunkara Satyanarayana, S/o. Venkata Apparao, Hindu, aged 55 years, Hotel Sridevi Meals, Rampachodavaram.
18. Chadaram Sridevi, W/o. Sattibabu, Hindu, aged 25 years, D/o. Vegi Veerraju, (Vegitable Shop), Maredumilli.
19. Kodela Chandrakala, W/o. Chantibabu, Hindu, aged 28 years, C/o. Vegi Veerraju, Vegetable Shop, Maredumilli.
20. Dadi Venkanna, S/o. Subbarao, Hindu, aged 30 years, C/o. Vegi Veerraju, Vegitable Shop, Maredumilli.
21. Murram Satya Sri,W/o. Sai Babu, Hindu, aged 35 years, H.No. 3-93, Kusumara, Gangavaram - 533284.
22. Marri Satti Babu, S/o. Ramarao,(RTC Conductor), Hindu, aged 50 years, H.No. 3-225, Thota Veedhi, Yeleswaram.
23. Sikile John David, S/o. David, Christian, aged 60 years, H.No. 4-4-27, Bandavari Peta, Parama Agraharam, Amalapuram.
24. Seelam Srinivasa Rao, S/o. Ramachandra Rao, Hindu, aged 50 years, D.No. 4-131, Guvvalavari Palem, Vilasa, Ayinavilli Mandal.
25. Pypoori Venkateswara Rao, S/o. Rama Rao, Hindu, aged 50 years, H.No. 1-70, Near Venkateswara Swami Temple, Vilasa, Ayinavilli Mandal.
26. Karella Veera Raghavulu, S/o. Suryanarayana Murthy, Hindu, aged 55 years, D.No. 1-69, Kykalapeta, Near Veerabhadra Swamy Temple, Vilasa, Ayinavilli Mandal.
27. Katari Mohana Rao, S/o. Ranga Rao, Hindu, aged 60 years, Vilasa, Ayinavilli Mandal.
28. Narise Srinu, S/o. Satyanarayana, Hindu, aged 55 years, D.No. 9-10-215/216, Pedda Bazar, 22nd Ward,Tuni.
29. Kasireddy Venkata Ramesh Chandra, S/o. Satyanarayana, Hindu, aged 35 years, Velamaveedhi, Mangithurthi, Pithapuram.
30. Adduri Nageswara Rao, S/o. Tata Rao, Hindu, aged 30 years, Rajeev Colony, F.K.Palem, Pithapuram Mandal.
31. Official Receiver, East Godavari District, Rajahmundry ...*Respondents*

పై గ్రంథములో పిటిషనరు/ డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంథములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 30-12-2022వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

పెద్దాపురం **ఆర్.జి.ఎస్.ప్రసాద్,** అడ్వకేట్
13-12-2022 గోరక్షణపేట, రాజమండ్రి